ప్రకాశం జిల్లా తేదీ:03.02.2025

**మార్కాపురం టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ లను మరియు మార్కాపురం సర్కిల్ ఆఫీస్ ను తనిఖీ చేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఐపీఎస్ గారు.**

**సీసీ కెమెరాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ గారు**

**సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు:జిల్లా ఎస్పీ గారు**

సందర్శనలో భాగంగా ముందుగా సర్కిల్ మరియు పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, రికార్డ్ రూమ్, లాకప్ రూమ్, రైటర్ రూమ్, ఎస్సై రూమ్ లను పరిశీలించారు. అలాగే ఆ కేసుల పరిష్కారానికి ఏ విధంగా కృషి చేయాలో పలు కీలక సూచనలు చేశారు.

గ్రామాల్లో శాంతిభద్రతలను నెలకొల్పడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఏర్పాటు చేసిన ఒక్క సీసీ కెమెరా 100మంది పోలీసులతో సమానమని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు. మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆయా గ్రామాలలో ప్రధాన విధుల్లో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను రూరల్ పోలీస్ స్టేషన్ లో సోమవారం జిల్లా ఎస్పీ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ గ్రామస్తులందరి సహకారంతో ఆయా గ్రామలలో 20 సీసీ కెమెరాల ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. స్థానికంగా జరిగే నేరాలతో పాటు గ్రామాల్లో జరిగే గొడవలను నిఘా నేత్రాలు నిక్షిప్తం చేస్తాయని, పోలీసులకు కేసుల దర్యాప్తులో సీసీ కెమెరాల ఫుటేజీలు కీలకంగా మారుతున్నాయన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో ప్రజలకు రక్షణగా మారుతున్నాయన్నారు. ఆయా గ్రామాలను ఆదర్శంగా తీసుకొని సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్థానికంగా జరిగే నేరాలను ప్రజలు ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

జిల్లా ఎస్పీ గారి వెంట మార్కాపురం డిఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, మార్కాపురం సిఐ సుబ్బారావు, మార్కాపురం టౌన్ ఎస్సై సైదుబాబు, రూరల్ ఎస్సై అంకమరావు, ఎస్ఐ Dr.రాజమోహన్ రావు, ట్రాఫిక్ ఎస్సై అహరోను మరియు సిబ్బంది ఉన్నారు.







